ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 20-08-2025 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మూసీ నదిలో గోదావరి నీటిని నింపి హైదరాబాద్ పాత నగరం వైభవాన్ని పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

2. ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఈ రోజు పార్లమెంటరీ భవనంలో నామినేషన్ వేశారు.

3. యూరియా నిల్వలపై ముఖ్యమంత్రి శ్వేతపత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు డిమాండ్ చేశారు.

4. రాష్ట్రంలో మొట్టమొదటి మూడు రోజుల రాష్ట్రస్థాయి మహిళా పోలీసు సమావేశాలు ఈ రోజు హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని పోలీస్ అకాడమీలో ప్రారంభం అయ్యాయి.

Foundation:

హైదరాబాద్ హైటెక్ సిటీలోని గచ్చిబౌలిలో నూతన జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ ను బెంగళూరు, చెన్నైలతో పోటీ పడటమే కాకుండా.. టోక్యో, న్యూయార్క్ ల వంటి ప్రపంచ మహా నగరాలతో కూడా పోటీ పడుతుందని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి 2047 బృహత్ ప్రణాళికను ప్రకటిస్తూ.. ముఖ్యమంత్రి హైదరాబాద్ పాత నగరం వైభవాన్ని పునరుద్ధరించేందుకు గోదావరి నీటితో మూసి నదిని నింపుతామన్నారు. మధ్య తరగతి వారికి రాజీవ్ స్వగృహ ఇళ్లు ఇస్తామని, నగర విస్తరణ ద్వారా మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రపంచ శ్రేణి సదుపాయాలతో నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయాలు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తాయని చెప్పారు. అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. 18 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి 2025 భూభారతి చట్టాన్ని రూపొందించామన్నారు. ఈ చట్టం కింద 8లక్షల 60 వేల దరఖాస్తులు రాగా, ఇప్పటివరకు 2 లక్షల దరఖాస్తులు పరిష్కరించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కూడా మాట్లాడారు.

PN

**RADHAKRISHNAN – NOMINATION**

ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు పార్లమెంట్ హౌస్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జె.పి. నడ్డా, కిరెన్ రిజిజు, ఎన్డీఏ మిత్రపక్షాల నాయకులు ఎల్జేపీ (ఆర్)కి చెందిన చిరాగ్ పాస్వాన్, జెడి (యు)కి చెందిన రాజీవ్ రంజన్ సింగ్, ఎన్సీపీకి చెందిన ప్రఫుల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతి ఎన్నికకు నామినేషన్ వేసే ముందు సి.పి. రాధాకృష్ణన్ పార్లమెంటు భవన సముదాయంలోని ప్రేరణ స్థల్ వద్ద మన దేశ ప్రముఖ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల వద్ద పుష్పగుచ్ఛాలతో నివాళి అర్పించారు. కాగా, ప్రతిపక్ష ఇండి కూటమి తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపింది. ఆయన రేపు నామినేషన్ వేస్తారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక వచ్చే నెల 9న జరుగుతుంది.

**NSD**

**DHARNA**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా, ఎరువుల కొరతతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించడంలో అవగాహన, చిత్తశుద్ధి లేకపోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యులని విమర్శించారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నందున.. యూరియా నిల్వలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్ నందినగర్ లోని తన నివాసంలో తారకరామారావు విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు గత 2 నెలల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. BYTE

ఇదిలాఉండగా జోగులాంబ గద్వాల్, రాజన్న సిరిసిల్లా, వరంగల్, మహబూబాబాద్ తో పాటు కొన్ని జిల్లాల రైతుల యూరియా కొరత నిరసన తెలుపుతున్నారు. అనేక చోట్ల రోడ్లు దిగ్బందనాలు, ధర్నాలకు దిగారు. కాగా, జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోని ఎల్లారెడ్డి పేట మండలం

బొప్పపూర్ గ్రామంలో యూరియా కొరతపై రైతులు ఆందోళనకు దిగారు. వరంగల్ జిల్లాలో ఖానాపూర్ మండలం బుద్దారావు పేట, మహబూబాబాద్ జిల్లాలో రైతులు రోడ్డు దిగ్బందనానికి దిగారు.

PTC

**ఎమ్మెల్యే హరీశ్ రావు**

రాష్ట్రంలో రైతులందరికీ యూరియా అందించాలని లేదా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఈరోజు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో

యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రపంచ అందాల పోటీల మీద పెట్టి శ్రద్ధ, యూరియా మీద లేదన్నారు.

PTC

UREA

తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు యూరియా కొరతపై నిర్వహించిన ఆందోళన సత్ఫలితాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడానికి ఆమోదం తెలిపారు. కర్ణాటక నుంచి 10వేల 800 మెట్రిక్ టన్నుల యూరియా రవాణా ఇప్పటికే ప్రారంభమైందని.. ఈ వారంలో అదనంగా మరో 3 కన్సైన్ మెంట్లు పంపాలని కోరమాండల్ ఇంటర్నేషనల్ సంస్థను ఆదేశించినట్లు ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. ఈ అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావించిన ఎంపీలను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు.

DESK

**మేడారం జాతరకు రూ. 150కోట్లు:**

ములుగు జిల్లా తాడువాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 జనవరి 28 నుండి 31 వరకు నాలుగు రోజులపాటు జరగనున్న నేపథ్యంలో జాతర నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం 150 కోట్లు మంజూరు చేసింది.జాతర విజయవంతంగా నిర్వహించుకునేందుకు, మేడారంలో భక్తుల సౌకర్యార్థం శాశ్వత నిర్మాణాల పనులు ,

రహదారుల మరమ్మతులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల ఏర్పాట్లు , అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం ఈ నిధులను ఈరోజు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

PTC Mulugu

**చెక్ డ్యామ్**

జోగులాంబ గద్వాల జిల్లా లో చెక్ డ్యామ్ ల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరుగుతాయని అదనపు కలెక్టర్ నర్సింగరావు సూచించారు. చిన్న పోతులపాడు చెక్ డ్యాం చంద్రశేఖర్ నగర్ కొరివిపాడు లోని ఎన్ ఆర్ జి ఎస్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 256 పనులలో చెక్ డ్యాం నిర్మాణం ఒకటి అని తెలిపారు.

పిటిసి, జోగులాంబ గద్వాల

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

రాజన్న సిరిసిల్ల జిల్లా లో పాడి పశువులను సద్వినియోగం చేసుకొని పేద కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందాలని , రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. జిల్లా లోని గంభీరావుపేట మండలం దేశాయిపల్లి గ్రామంలోని ప్రగతిభవన్

లో 17 మంది ఎస్సీ లబ్ధిదారులకు ఒ క్కొకరికి 2 చొప్పున మొత్తం 34 పాడి పశువులను కలెక్టర్ పంపిణీ చేసి మాట్లాడుతూ..

బైట్: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

PTC, రాజన్న సిరిసిల్ల జిల్లా

పరిహారం.. జూపల్లి కృష్ణారావు

అసిఫాబాద్ జిల్లాలో నిరంతర భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా నిన్న రాత్రి జైనూరు మండలంలోని మార్లవాయి ఆశ్రమ పాఠశాలలో ఆయన బస చేసి ఈరోజు ఆసిఫాబాద్ మండలంలోని రాజుర వద్ద తెగిన వంతెనను పరిశీలించా రు. కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే , తదితర అధికారులు, ఎమ్మెల్సీ విఠల్ , ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి వర్షాల వల్ల జరిగిన నష్టం పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

BYTE

ఆసిఫాబాద్ జిల్లా, పిటిసి

CONFERENCE:

తెలంగాణలో మొట్టమొదటి రాష్ట్రస్థాయి మహిళా పోలీసుల సమావేశం ఈరోజు రాజేంద్రనగర్ లోని రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సమావేశంలో డీజీపీలు అభిలాష బిస్త్, చారుసిన్హా, శిఖాగోయల్, స్వాతి లక్రాలతో పాటు 400 మంది పోలీసు అధికారులు పాల్గొంటున్నారు. కానిస్టేబుల్ నుంచి ఎస్పీ ర్యాంకు వరకు మహిళా పోలీసులు ఈ సమావేశానికి హాజరయ్యారు. మహిళలు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సవాళ్లు.. వారి అనుభవం, వారికి అవసరమైన మౌలిక వసతులపై మొదలైన అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. పోలీసు దళంలో మహిళా శక్తిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

DESK

SRIDHAR BABU

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన జరిగిన తెలంగాణ జీవశాస్త్రాల మండలి సమీక్ష సమావేశంలో.. జీవ శాస్త్రాల రంగం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. జీవ శాస్త్రాల ఆవిష్కరణలతో తెలంగాణ భౌగోళిక కేంద్రంగా మారిందని, రాష్ట్రంలో 2వేలకు పైగా జీవ శాస్త్రాల కంపెనీలు ఏర్పాటు అయ్యాయని

తెలిపారు. గత సంవత్సరంలో సాధించిన ప్రగతి.. భవిష్యత్తు తరాలకు అవసరమైన విజ్ఞాన బోధక పర్యావరణ వ్యవస్థను సృష్టించేందుకు ప్రభుత్వం అవలంబించిన వ్యూహాత్మక నిబద్ధతను చాటుతుందని అన్నారు.

PN

WEATHER

రాష్ట్రంలో కుమురం భీం అసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. కాగా, రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. దీంతో ఎల్లో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. అలాగే రేపు రాష్ట్రంలో కొన్ని జిల్లాలో ఇదే వాతావరణం కొనసాగుతోంది.

PN